
# అత్యున్నత స్థాయుల్లో జరిగే అవినీతిపై అస్త్రం




### లోక్‌పాల్ చైర్‌పర్సన్, సభ్యుల నియామకం

- 2024, ఫిబ్రవరి 27న రాష్ట్రపతి లోక్‌పాల్ చైర్ పర్సన్, సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### చైర్‌పర్సన్

- జస్టిస్ అజయ్ మాణిక్‌రావ్ ఖాన్విల్కర్

### జ్యుడీషియల్ మెంబర్స్

- జస్టిస్ లింగప్ప నారాయణ స్వామి (హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి)
- జస్టిస్ సంజయ్ యాదవ్ (అలహాబాద్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి)
- జస్టిస్ రితురాజ్ అవస్థి (కర్ణాటక హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి)

### నాన్ జ్యుడీషియల్ మెంబర్స్

- సుశీల్ చంద్రం (ఎన్నికల మాజీ ప్రధాన కమిషనర్)
- పంకజ్ కుమార్ (గుజరాత్ మాజీ ముఖ్యకార్యదర్శి)
- అజయ్ టిర్కే (గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ కార్యదర్శి)
- ఈ నియామకాలు వారు బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి అమల్లోకి వస్తాయి.
- లోక్‌పాల్ అనేది అవినీతి వ్యతిరేక అంబుడ్స్‌మన్.
- జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్ సుప్రీంకోర్టు జడ్జిగా 2016, మే 13 నుంచి 2022, జూలై 29 వరకు పని చేశారు.
- ఖాన్విల్కర్ సుప్రీంకోర్టు జడ్జిగా పలు రకాల తీర్పులతో భాగస్వాములయ్యారు. అవి..
  1) శబరిమల ఆలయానికి మహిళల ప్రవేశం
  2) స్వలింగ సంపర్కం నేరం కాదు
  3) ఆధార్ చెల్లుబాటు
  4) 2002 గుజరాత్ అల్లర్ల కేసులో ప్రధాన మంత్రి మోదీ నిర్దోషిగా నిర్ధారించిన బెంచ్‌కు నాయకత్వం వహించారు.
- ఖాన్విల్కర్ మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తిగా, బొంబాయి హైకోర్టు జడ్జిగా పని చేశారు.

### లోక్‌పాల్ గురించి

- దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.
- దీని నినాదం 'డు నాట్ బీ గ్రీడీ ఫర్ ఎనీవన్స్ వెల్త్'.
- సామాన్య పౌరుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి ఎంతమేరకు అరికట్టారనేదానిపై ప్రజాస్వామ్య వ్యవస్థల విజయం, సామాజిక, ఆర్థిక అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.
- వివిధ దేశాల్లో అత్యున్నత స్థాయుల్లో జరిగే అవినీతిని నిర్మూలించేందుకు సంస్థాగతమైన ఏర్పాటు చేశారు. అవి..
  1) అంబుడ్స్‌మన్ వ్యవస్థ
  2) పాలనా న్యాయస్థానాల వ్యవస్థ
  3) ప్రొక్యురేటర్ సిస్టం
- ప్రభుత్వంలో ఉన్నత స్థాయి పదవుల్లోని వ్యక్తులపై ఉన్న అవినీతి ఆరోపణలు, అధికార దుర్వినియోగం, ఆక్రమణలపై విచారించే స్వతంత్ర న్యాయాధికార వ్యవస్థను 'అంబుడ్స్‌మన్' పేరుతో తొలిసారి 1809లో స్వీడన్‌లో ఏర్పాటు చేశారు.
- అంబుడ్స్‌మన్ అంటే 'ప్రజల న్యాయవాది' అని అర్థం.
- స్వీడిష్ అంబుడ్స్‌మన్‌ను పార్లమెంట్ నాలుగేండ్ల కాలపరిమితితో నియమిస్తుంది. ఈయన పార్లమెంట్, పాలనా వ్యవస్థ, న్యాయవ్యవస్థలకు అతీతుడు. ఇది స్వయంప్రతిపత్తిగల 'రాజ్యపరమైన వ్యవస్థ'.
- 1919లో ఫిన్లాండ్, 1955లో డెన్మార్క్, 1962లో నార్వే అంబుడ్స్‌మన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాయి.
- ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న తొలి కామన్వెల్త్ దేశం 'న్యూజిలాండ్ (1962)'. దాని పేరు 'పార్లమెంటరీ కమిషనర్ ఫర్ ఇన్వెస్టిగేషన్.
- బ్రిటన్‌లో 1967లో 'పార్లమెంటరీ కమిషనర్ ఫర్ అడ్మినిస్ట్రేషన్' పేరుతో అంబుడ్స్‌మన్ వ్యవస్థ ఏర్పడింది.
- రష్యా, చైనా, పోలెండ్, హంగేరి, చెకోస్లోవేకియా, రుమేనియా 'ప్రొక్యురేటర్ వ్యవస్థ' పేరుతో అంబుడ్స్‌మన్ వ్యవస్థను ఏర్పాటు చేశాయి.

### భారతదేశంలో..

- దేశంలో అత్యున్నత స్థాయి వ్యక్తుల అవినీతి చర్యలను విచారించేందుకు 'లోక్‌పాల్' వ్యవస్థను ఏర్పాటు చేయాలని 1959లో నాటి ఆర్థికమంత్రి సీడీ దేశ్‌ముఖ్ ప్రతిపాదించారు.
- పార్లమెంట్ సభ్యుడైన లక్ష్మీమాల్ సింఘ్వీ 1963లో లోక్‌పాల్ అనే పదాన్ని ప్రతిపాదించారు.
- 1966లో మొరార్జీ దేశాయ్ నాయకత్వంలో ఏర్పడిన మొదటి పరిపాలనా సంస్కరణల సంఘం లోక్‌పాల్, లోకాయుక్త వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది.
- లోక్ అంటే ప్రజలు, పాల్ అంటే సంరక్షకుడు అని అర్థం (సంస్కృతంలో)

### లక్షణాలు

- నియామకాలు రాజకీయాలకు అతీతంగా జరగాలి
- స్వతంత్రత, నిష్పాక్షికతను ప్రదర్శించాలి.
- హోదా దేశంలో అత్యున్నత న్యాయాధికారులతో సమానంగా ఉండాలి.
- న్యాయవ్యవస్థ జోక్యానికి అవకాశం లేని విధంగా దర్యాప్తు జరగాలి.
- అధికార పక్షం వారు ఎలాంటి ప్రయోజనాలు ఆశించకూడదు.




- తమ విధులకు సంబంధించి సమాచారాన్ని పొందేందుకు అధికారం ఉండాలి.

### లోక్‌పాల్ బిల్లు – పార్లమెంట్

- 1968లో ఇందిరాగాంధీ ప్రభుత్వం మొదటిసారి లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. దీన్ని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ప్రవేశ పెట్టారు. దీన్ని లోక్‌సభ ఆమోదించగా, రాజ్యసభ పరిశీలనలో ఉండగా లోక్‌సభ రద్దయ్యింది. దీంతో బిల్లు కూడా రద్దయ్యింది.
- ఈ బిల్లు 8 సార్లు విఫలమైంది.
- 2013లో లోక్‌పాల్ బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. అప్పటి రాష్ట్రపతి 2014, జనవరి 1న (ప్రణబ్ ముఖర్జీ) ఆమోదించారు.
- అమలు 2014, జనవరి 16
- జాతీయ స్థాయిలో జరిగే అవినీతి, అక్రమాలను విచారించేందుకు స్వయం ప్రతిపత్తితో చట్టబద్ధత కలిగిన వ్యవస్థను లోక్‌పాల్‌గా, రాష్ట్ర స్థాయిలో లోకాయుక్తగా పేర్కొన్నారు.

### లోక్‌పాల్ నిర్మాణం

- ఒక చైర్మన్
- 8 మంది సభ్యులు
- వీరిలో సగం మంది జ్యుడీషియల్ సభ్యులు, మిగిలిన సగం మంది పరిపాలన, అవినీతి నిర్మూలన, వివిధ రంగాల్లో నిష్ణాతులై ఉండాలి.
- మొత్తం సభ్యుల్లో సగం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, మహిళా వర్గానికి చెందిన వారై ఉండాలి.

### నియామకం

- లోక్‌పాల్ చైర్మన్, సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు.
- ప్రధానమంత్రి నాయకత్వంలో గల ఎంపిక కమిటీ సిఫారసుల మేరకు ఈ నియామకాన్ని రాష్ట్రపతి చేపడతారు.
- ఈ ఎంపిక కమిటీలో లోక్‌సభ స్పీకర్, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, సుప్రీం కోర్టు ప్రధాన న్యామూర్తి లేదా ఆయన సిఫారసు చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి, ఒక నిష్ణాతుడైన వ్యక్తి సభ్యులుగా ఉంటారు.

### చైర్మన్, సభ్యుల అర్హతలు

- చైర్మన్‌గా నియమితులైన వారు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా నిష్ణాతుడై ఉండాలి.
- జ్యుడీషియల్ సభ్యులుగా నియమితులయ్యే వారు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా లేదా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి.

### పదవీకాలం – జీతభత్యాలు

- లోక్‌పాల్ చైర్మన్, సభ్యుల పదవీకాలం 5 సంవత్సరాలు లేదా 70 సంవత్సరాల వయస్సు.
- వీరు పదవీ విరమణ అనంతరం 5 సంవత్సరాల వరకు ఉపరాష్ట్రపతి, పార్లమెంట్, శాసన సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయరాదు.
- చైర్మన్, సభ్యులు తమ రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించాలి.
- అక్రమ ప్రవర్తన, కారణంగా సుప్రీం కోర్టు సిఫారసుల మేరకు వీరిని తొలగించే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది.
- లోక్‌పాల్ చైర్మన్‌కు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమానంగా సభ్యులకు సుప్రీం కోర్టు న్యాయమూర్తులతో సమానంగా జీతభత్యాలు ఉంటాయి.
- ఏడేళ్ల కాలపరిమితి దాటిన ఫిర్యాదులను లోక్‌పాల్ విచారణకు స్వీకరించదు.
- సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు దీనికి వర్తిస్తాయి.

### అధికారాలు–విధులు

- లోక్‌పాల్‌కు స్వతంత్రంగా ఒక విచారణ, ప్రాసిక్యూషన్ విభాగం ఉంటుంది. ప్రధాన మంత్రి సహా ఇతర ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఇది విచారిస్తుంది.
- కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) విచారించిన అంశాలను, తీసుకున్న చర్యలను లోక్‌పాల్‌కు తెలియజేయాలి.
- సీబీఐతో పాటు దేశంలో అన్ని విచారణ సంస్థలు లోక్‌పాల్ పరిధిలోకి వస్తాయి.
- విచారణకు ముందస్తు అనుమతి అవసరం లేదు.
- ఫిర్యాదులపై దర్యాప్తును 60 రోజుల్లో, విచారణను 6 నెలల్లో ముగించాలి.
- న్యాయవ్యవస్థపై విచారణ చేసే అధికారంలోకి లోక్‌పాల్‌కు లేదు.
- పీఎంపై అవినీతి ఆరోపణలకు సంబంధించి లోక్‌పాల్ విచారణను మెజారిటీ సభ్యుల అనుమతితో జరపాలి. 3/4వ వంతు చైర్మన్‌తో సభ్యులు ఆమోదించాలి.
- లోక్‌పాల్ మొదటి చైర్‌పర్సన్– పినాకి చంద్ర ఘోష్ (23–03–2019 నుంచి 27–05–2022)
- ప్రస్తుత చైర్‌పర్సన్– ప్రదీప్ కుమార్ మొహంతి (అడిషనల్ చార్జ్, 25–05–2022 నుంచి)

### లోకాయుక్త

- దేశంలో మొదటిసారి ఒడిశా 1970లో లోకాయుక్త చట్టాన్ని రూపొందించింది. కానీ, అది 1983లో అమలోకి వచ్చింది.
- మహారాష్ట్ర 1971లో లోకాయుక్త చట్టాన్ని రూపొందించి అమలు చేసింది. ఈ చట్టాన్ని అమలు చేసిన తొలి రాష్ట్రం మహారాష్ట్ర.
- ఆంధ్రప్రదేశ్‌లో లోకాయుక్త చట్టం 1983, సెప్టెంబర్ 23 నుంచి అమల్లోకి వచ్చింది.
- ఏపీ లోకాయుక్త– పీ లక్ష్మణ రెడ్డి (15–09–2019 నుంచి)
- ఏపీ తొలి లోకాయుక్త– ఆవుల సాంబశివరావు (14–11–1983 నుంచి 13–11–1988)

తాన్న రవి
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్
91107 62187



### విద్య, ఉద్యోగ సమాచారం

**నేషనల్ హైవేస్‌లో..**

**నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: చీఫ్ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్, హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూలై 22
- వెబ్‌సైట్: www.nhai.gov.in

**చార్టర్డ్ అకౌంటెంట్లు...**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 9
- పోస్టులు: చార్టర్డ్ అకౌంటెంట్ (స్పెషలిస్ట్)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 27
- వెబ్‌సైట్: https://sbi.co.in

**పీఎంబీఐలో...**

**న్యూఢిల్లీలోని ఫార్మాస్యూటికల్స్ అండ్ మెడికల్ డివైజెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (పీఎంబీఐ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**


- మొత్తం ఖాళీలు: 44
- పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్, సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్, లీగల్ తదితరాలు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: జూలై 8
- వెబ్‌సైట్: https://janaushadhi.gov.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: తెలంగాణ చరిత్ర, సైకాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# మండల పరిషత్‌ను ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం?




**126. లోక్ సభలో సభ్యుడు కానప్పటికీ, సభా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కింది వారిలో ఎవరికి ఉంటుంది?**
A) అటార్నీ జనరల్
B) సొలిసిటర్ జనరల్
C) ఉపరాష్ట్రపతి
D) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
**జవాబు:** A

**127. వీరపురుష దత్తుడి గురించి సరికానిదాన్ని గుర్తించండి?**
A) ఇతను దక్షిణ భారతదేశ అశోకుడని కీర్తించబడ్డాడు
B) ఇక్ష్వాకు రాజుల్లో జైనమతం స్వీకరించిన ఏకైక రాజు
C) ఇతడిని 'మహారాజు' అని పేర్కొన్న శాసనాలు జగ్గయ్యపేట, నాగార్జున కొండ శాసనాలు
D) ఇతని పాలనా కాలం మహాయాన బౌద్ధానికి స్వర్ణయుగంగా పేర్కొనవచ్చు
**జవాబు:** B
**వివరణ:** ఇక్ష్వాకు రాజుల్లో బౌద్ధమతం స్వీకరించిన ఏకైక రాజు

**128. విజయనగరాన్ని పాలించిన నాలుగు వంశాల వరుస క్రమాన్ని రాయండి?**
A) సంగమ వంశం, తుళువ వంశం, సాళువ వంశం, అరవీటి వంశం
B) తుళువ వంశం, సంగమ వంశం, సాళువ వంశం, అరవీటి వంశం
C) సంగమ వంశం, సాళువ వంశం, తుళువ వంశం, అరవీటి వంశం
D) సంగమ వంశం, సాళువ వంశం, అరవీటి వంశం, తుళువ వంశం
**జవాబు:** C

**129. గిని సూచికను దేని కోసం ఉపయోగిస్తారు?**
A) విద్యావంతుల్లో నిరుద్యోగితను అంచనా వేయడానికి
B) దారిద్ర్య రేఖను గుర్తించడానికి
C) ఆదాయ వ్యత్యాసాలను అంచనా వేయడానికి
D) పేదల్లో ఆకలి సూచీ
**జవాబు:** C

**130. ఒకటో జాతీయ జలమార్గం (National Water way-1) ఎక్కడి నుంచి ఎక్కడకు ఉంది?**
A) ధుబ్రీ–సాదియా
B) హల్దియా–అలహాబాద్
C) కొట్టాపురం–కొల్లాం
D) కాకినాడ–పుదుచ్చేరి
**జవాబు:** B
**వివరణ:** NW-1 (1620 km)– గంగా–భాగీరథి–హుగ్లీ నదీ వ్యవస్థ ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్
NW-2 (891 km)– ధుబ్రీ–సాదియా– బ్రహ్మపుత్రా నది–అసోం
NW-3 (205 km)– కొట్టాపురం–కొల్లాం–కేరళ

**131. UPSC గురించి సరైనవి గుర్తించండి?**
1. UPSC చైర్మన్ లేదా సభ్యునిగా పదవిని పొందడానికి 10 సం. లు కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో పనిచేసిన అనుభవం ఉండాలి.
2. UPSC సభ్యులు తమ రాజీనామాను UPSC చైర్మన్ కు ఇవ్వాలి.
3. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలు UPSC చైర్మన్, సభ్యులకు వర్తిస్తాయి.
A) 1, 2, 3 B) 1, 2
C) 2, 3 D) 1, 3
**జవాబు:** D
**వివరణ:** UPSC సభ్యులు తమ రాజీనామాను రాష్ట్రపతికి ఇవ్వాలి

**132. కింది వాటిలో రాష్ట్రపతి వీటో చేయలేని అంశాలను గుర్తించండి?**
1. రాజ్యాంగ సవరణ బిల్లు
2. ఆస్తుల జాతీయ బిల్లులు
3. ఆర్థిక బిల్లులు
4. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ బిల్లులు
A) 1, 2, 3 B) 2, 3
C) 1, 3, 4 D) పైవన్నీ
**జవాబు:** D
**వివరణ:** వీటో అంటే బిల్లులను రాష్ట్రపతి తిరస్కరించడం, నిరోధించడం లేదా నిలుపుదల చేయడం

**133. అశోక్ మెహతా కమిటీ సిఫారసు ప్రకారం మండల పరిషత్‌ను ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం ఏది?**
A) కర్ణాటక B) మధ్యప్రదేశ్
C) పశ్చిమ బెంగాల్ D) కేరళ
**జవాబు:** A
**వివరణ:** నాటి ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే– 1985. మండల పరిషత్‌ను ప్రవేశపెట్టిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ (నందమూరి తారక రామారావు).

**134. బేరుబారి కేసులో ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదని తీర్పు ఇచ్చింది. తిరిగి 1973లో కేశవానంద భారతి కేసులో ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగంగా పేర్కొంది. ఇలా ఏ ప్రకరణ ప్రకారం సుప్రీం కోర్టు తన తీర్పులను రివ్యూ చేయగలదు?**
A) ప్రకరణ 129 B) ప్రకరణ 137
C) ప్రకరణ 142 D) ప్రకరణ 152
**జవాబు:** B
**వివరణ:** రాజ్యాంగంలోని ఆర్టికల్ 137 ప్రకారం సుప్రీం కోర్టు తన తీర్పులు, ఆదేశాలను సమీక్షించే అధికారం ఉంది.

**135. కింది ఔషధాలను, ఉపయోగాలను జతపర్చండి.**
a. మార్ఫిన్ 1. హైపర్ టెన్షన్ తగ్గిస్తుంది
b. రిసర్పిన్ 2. నొప్పి నివారిణి
c. ఎపిడ్రిన్ 3. మలేరియా నివారిణి
d. క్వినైన్ 4. అస్తమాను నివారిస్తుంది
A) a-2, b-1, c-4, d-3
B) a-1, b-4, c-3, d-2
C) a-4, b-2, c-1, d-3
D) a-3, b-1, c-4, d-2
**జవాబు:** A

**136. అమెరికా సుప్రీం కోర్టు మార్బరీ VS మాడిసన్ 1903 కేసు దేనికి సంబంధించినది?**
A) న్యాయ సమీక్ష అధికారం
B) రాష్ట్రపతి న్యాయపరమైన అంశాలపై సుప్రీంకోర్టును సలహా ఇవ్వమని అడగటం
C) కేంద్ర – రాష్ట్ర సంబంధాలు
D) ప్రాథమిక హక్కులు
**జవాబు:** A
**వివరణ:** రాజ్యాంగ నిర్మాతలు న్యాయ సమీక్ష విధానాన్ని అమెరికా నుంచి స్వీకరించారు. న్యాయ సమీక్ష పితామహుడు– జస్టిస్ మార్షల్

**137. ప్రకరణ 165 ప్రకారం అడ్వకేట్ జనరల్ గురించి సరైనవి గుర్తించండి.**
1. కేంద్రంలో అటార్నీ జనరల్ నిర్వహించే విధులే రాష్ట్రంలో అడ్వకేట్ జనరల్ నిర్వహిస్తారు
2. ఇతని జీతభత్యాలు రాష్ట్రపతి నిర్ణయిస్తారు.
3. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన వ్యక్తికి ఉండాల్సిన అర్హతలన్నీ అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యే వ్యక్తికి ఉండాలి
A) 1, 2 B) 2, 3
C) 1 D) 1, 2, 3
**జవాబు:** C
**వివరణ:** ఇతని జీత భత్యాలను గవర్నర్ నిర్ణయిస్తారు.
– హైకోర్టు జడ్జిగా నియమితులైన వ్యక్తికి ఉండాల్సిన అర్హతలన్నీ అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యే వ్యక్తికి కూడా ఉండాలి.

**138. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. ప్రపంచంలో తేయాకు (టీ) అతిపెద్ద ఉత్పత్తిదారు, వినియోగదారు
2. కాఫీ ఉత్పత్తిలో భారతదేశం 6వ స్థానంలో ఉంది
3. 90% తేయాకు ఉత్పత్తి 4 రాష్ట్రాల్లో జరుగుతుంది
A) 1, 2 B) 1
C) 2, 3 D) 1, 2, 3
**జవాబు:** D
**వివరణ:** 4 రాష్ట్రాలు– అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ. భారత్‌లో నీలగిరి, డార్జిలింగ్, అసోం వంటి ప్రదేశాలు తేయాకు ఉత్పత్తిలో ప్రసిద్ధి గాంచినవి.

**139. స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశ జాతీయ, తలసరి ఆదాయాలను అంచనా వేసిన వారిని గుర్తించండి?**
1. దాదాభాయ్ నౌరోజీ
2. V.K.R.V. రావు
3. B.N. శర్మ
4. B. నటరాజన్
A) 1 B) 2, 3
C) 2, 3, 4 D) 1, 2, 3, 4
**జవాబు:** D
**వివరణ:** దాదాభాయ్ నౌరోజీ (1868)– 340 కోట్లు
బి.ఎన్. శర్మ (1911)
వి.కె.ఆర్.వి రావు (1931–32)– 1689 కోట్లు
బి. నటరాజన్ (1938–39)– 1482 కోట్లు

**140. 1944లో ఎస్.ఎస్. అగర్వాల్ రూపొందించిన గాంధేయ వృద్ధి నమూనాను ఏ ప్రభుత్వం అమలు చేసింది?**
A) వి.పి. సింగ్ ప్రభుత్వం
B) వాజ్‌పేయి ప్రభుత్వం
C) ఇందిరాగాంధీ ప్రభుత్వం
D) జనతా ప్రభుత్వం
**జవాబు:** D
**వివరణ:** ఆర్థిక శక్తి కేంద్రీకృతం కాకుండా ఆదాయాన్ని ఆస్తులను సమానంగా పంపిణీ చేయాలని గాంధేయ వ్యూహం తెలియజేస్తుంది.

**141. భారతదేశానికి విదేశాలతో సరిహద్దుల పొడవు పరంగా, దేశాలను ఎక్కువ నుంచి తక్కువకు అమర్చండి?**
1. నేపాల్ 2. పాకిస్థాన్
3. బంగ్లాదేశ్ 4. చైనా
5. మయన్మార్
A) 4, 3, 2, 1, 5
B) 3, 4, 2, 1, 5
C) 2, 3, 4, 5, 1
D) 3, 2, 4, 1, 5
**జవాబు:** B
**వివరణ:** బంగ్లాదేశ్– 4097km
చైనా– 3488km
పాకిస్థాన్– 3323km
నేపాల్– 1751km
మయన్మార్– 1643km

**142. దేశంలోని ప్రాజెక్టులు, రాష్ట్రాలను జతపర్చండి.**
a. యూరీ 1. కర్ణాటక
b. రాణా ప్రతాప్ సాగర్ ప్రాజెక్ట్ 2. జమ్మూకశ్మీర్
c. మలప్రభ ప్రాజెక్ట్ 3. ఉత్తరప్రదేశ్
d. రిహాండ్ 4. రాజస్థాన్
A) a-2, b-4, c-1, d-3
B) a-3, b-1, c-4, d-2
C) a-4, b-3, c-1, d-2
D) a-1, b-2, c-3, d-4
**జవాబు:** A

**143. వివిధ విప్లవాలు, అంశాలను జతపర్చండి.**
a. పసుపు విప్లవం 1. పండ్లు/తేనె
b. బ్రౌన్ విప్లవం 2. నూనెగింజలు
c. స్వర్ణ విప్లవం 3. ఉల్లిపాయలు
d. గులాబీ విప్లవం 4. లెదర్/కోకోవా
A) a-2, b-4, c-1, d-3
B) a-4, b-2, c-1, d-3
C) a-3, b-1, c-4, d-2
D) a-1, b-3, c-4, d-2
**జవాబు:** A

**144. కింది వాటిలో సరైనది ఏది?**
1. ఆర్యభట్ట సూర్య సిద్ధాంతం, సున్నా(0) మొదటగా ప్రతిపాదించాడు
2. వరాహమిహిరుడు న్యూటన్ కంటే ముందు భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉందని నిరూపించాడు
A) 1 B) 2
C) 1, 2 D) ఏదీకాదు
**జవాబు:** A
**వివరణ:** బ్రహ్మగుప్తుడిని ఇండియన్ న్యూటన్ అంటారు. ఇతను న్యూటన్ కంటే ముందు భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉందని నిరూపించాడు.
– వరాహమిహిరుడు జ్యోతిష్య శాస్త్రం మొదట ప్రవేశపెట్టాడు.

**145. లోక్ సభ, రాజ్య సభకు సంబంధించి సరైనవి గుర్తించండి.**
1. ద్రవ్య బిల్లుపై రాజ్య సభ చర్చించవచ్చు, సవరణను ప్రతిపాదించవచ్చు. కానీ తిరస్కరించే అవకాశం లేదు
2. లోక్ సభ స్పీకర్ ద్రవ్య బిల్లులను నిర్ధారిస్తారు. అతని నిర్ణయమే తుది నిర్ణయం
3. వాయిదా తీర్మానం అవిశ్వాస, విశ్వాస తీర్మానాలను ఇరు సభల్లో ప్రవేశపెట్టవచ్చు
A) 1 B) 1, 3
C) 1, 2 D) 1, 2, 3
**జవాబు:** C
**వివరణ:** వాయిదా తీర్మానం, అవిశ్వాస తీర్మానం, విశ్వాస తీర్మానాన్ని లోక్ సభలోనే ప్రవేశపెట్టాలి.

**146. కింది వాటిలో అత్యధిక శాసన సభ స్థానాల గల రాష్ట్రాన్ని గుర్తించండి?**
A) బీహార్ B) తమిళనాడు
C) మహారాష్ట్ర D) పశ్చిమబెంగాల్
**జవాబు:** D
**వివరణ:** ఉత్తరప్రదేశ్– 403
పశ్చిమ బెంగాల్– 294
మహారాష్ట్ర– 288, బీహార్– 243,
తమిళనాడు– 234.

**147. ట్రిబ్యునల్స్ గురించి సరైనవి గుర్తించండి.**
1. మౌలిక రాజ్యాంగంలో ట్రిబ్యునల్స్ అంశాన్ని 14–A భాగంలో పేర్కొన్నారు
2. ప్రకరణ 323A పాలనా ట్రిబ్యునల్స్‌ను వివరిస్తుంది
3. ప్రకరణ 323(B) ఇతర అంశాలకు చెందిన ట్రిబ్యునల్ గురించి చెబుతుంది
A) 1, 2, 3 B) 1, 2
C) 2, 3 D) 1, 3
**జవాబు:** C
**వివరణ:** మౌలిక రాజ్యాంగంలో ట్రిబ్యునల్స్ గురించి ప్రస్తావన లేదు. 42వ రాజ్యాంగ సవరణ చట్టం, 1976 ద్వారా 14(A) అనే భాగాన్ని ట్రిబ్యునల్స్ అనే అంశాన్ని చేర్చారు.

కె.భాస్కర్ గుప్తా
బీసీ స్టడీసర్కిల్,
హైదరాబాద్

